# పెదపాడు శాఖా గ్రంథాలయంలో ఉచిత వేసవి విజ్ఞాన శిబిరం

**దెందులూరు మే 31 నవభూమి :**పెదపాడు శాఖా గ్రంథాలయం నందు ఉచిత వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా శనివారం విద్యార్థిని విద్యార్థులకు రిసోర్స్ పర్సన్ వేమిరెడ్డి నాగేంద్ర "అభయ అరణ్యం" "అడవులు ఉపయోగాలు" గురించి విపులంగా తెలియపర్చి మన భారతదేశంలో ఎన్నో రకాల వన్యమృగాలు ఉన్నాయి తూర్పు ఆఫ్రికా,దక్షిణ అమెరికా ఖండాల తర్వాత భారత ఉపఖండంలోనే యెన్నో రకాల వన్యమృగాలు ఉన్నాయి మన దేశంలో 14 శాతం భూభాగంలో మాత్రమే అడవులు ఉన్నాయి. ఈ అడవులలోని వీటిలో ప్రత్యేకంగా ఏర్పరిచిన అభయారణ్యంలో,నేషనల్ పార్కులతో యీక్వారా మృగాలు,వన్యమృగాలు పరిరక్షించే బడుతున్నాయి. అంతేకాక దేశపు పశ్చిమ ప్రాంతంలో ఉన్న ఎడారులలో ఈశాన్య భారతదేశపు కొండ ప్రాంతాలలో,కోస్తా ప్రాంతాలలో యెన్నో రకల వన్య మృగాలు కనిపిస్తాయి. అండమాన్ నికోబార్,లక్షద్వీపాల లో కూడా సాగర జంతువుల పరిరక్షణ కేంద్రాన్ని, జలాశయాలన్నీ ఏర్పరిచారు అని తెలియజేశారు అనంతరం శ్రీ పంతులు జోగారావు రచించిన"చిట్టి బాబు చిట్టి కథలు"పుస్తకం నుండి "చిన్నారి చిట్టి ఎలుక సాహసాలు" అనే కథను విద్యార్థులచే చదివించడం, కథలు చెప్పించడం, పుస్తక సమీక్ష చేయించడం జరిగినది.తరువాత విద్యార్థినీ విద్యార్థులకు కంప్యూటర్ నాలెడ్జ్ లో భాగంగా కంప్యూటర్లో బొమ్మలు



వేయుట నేర్పించి వారితో బొమ్మలు వేయించడం జరిగినది.ఈ కార్యక్రమములో 30 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనినారు.ఈ కార్యక్రమం అంతయు గ్రంథాలయ అధికారి శ్రీ దుగ్గిపోగు జాన్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించుట జరిగినది. పాల్గొనని విద్యార్థిని విద్యార్థులకు స్నాక్స్ పంచిపెట్టడం జరిగినది అని తెలియజేశారు.

## ఒక్కరోజు ముందుగానే గాలాయగూడెంలో పింఛన్ల పంపిణీ చేసిన టిడిపి నేతలు అధికారులు



**దెందులూరు మే 31 నవభూమి :**తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రకాల ప్రజలు అభివృద్ధి సంక్షేమానికి చర్యలు తీసుకోవడంతోపాటు వృద్ధులకు దివ్యాంగులకు అన్ని రకాల పింఛన్లను ఒక్కరోజు ముందుగానే 31వ తేదీనే అందిస్తున్న ఘనత తమ తెలుగుదేశం కూటమి ప్రభుత్వాన్నిదని గాలాయగూడెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూజారి శ్రీనివాసరావు, గాలాయిగూడెం సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు పూజారి వెంకటరత్నం నాయుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మద్దా దయానంద రాజు అన్నారు. శనివారం దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామంలో నూతనంగా మంజూరైన పింఛన్ల తో పాటు అన్ని రకాల పింఛన్లను స్థానిక టిడిపి నేతలు దోరేపల్లి రమేష్, పూజారి రాజశేఖర్, జనసేన నేత పూజారి సీతారాం, పూజారి టాగూర్ నాయి బ్రాహ్మణ సేవా సమితి దెందులూరు నియోజకవర్గ విభాగం అధ్యక్షులు కొప్పాక వెంకటేశ్వరరావు కొండ, వెన్నమనేని రాజా పలువురు టిడిపి జనసేన కూటమి నాయకులతో కలిసి ఇంటింటికి లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు.


## దెందులూరు జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్ఎంగా వడ్లపట్ల విజయకుమార్



**దెందులూరు మే 31 నవభూమి :**దెందులూరు మండలం దెందులూరు శ్రీ గారపాటి హైమావతి దేవి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా వడ్ల పట్ల విజయ్ కుమార్ ను విద్యాశాఖ నియమించింది. వడ్లపట్ల విజయకుమార్ ఉంగుటూరు మండలం రాచూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం గా పనిచేస్తూ బదిలీల్లో భాగంగా దెందులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయుడిగా వచ్చారు. ప్రస్తుతం ఎక్కడ పనిచేస్తున్న హెచ్ఎం మల్లికార్జునరావు బదిలీల్లో భాగంగా పెదలింగ్రకొలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు హెచ్ఎం పట్లపట్ల విజయకుమార్కు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

## గొరిపర్తి ఇంటిపేరు వారి ఆధ్వర్యంలో అంకమ్మ తల్లి ఉత్సవాలు




**దెందులూరు మే 31 నవభూమి :**దెందులూరు మండలంలోని కొవ్వలి గ్రామంలో శ్రీ గొరిపర్తి అంకమ్మ తల్లి సంబరాలు గొరిపర్తి వారి ఇంటి పేరు ఉన్నటువంటి వారు ఆధ్వర్యంలో మహోత్సవాలు ఈనెల 30వ తేదీ నుండి ఒకటో తేదీ వరకు మూడు రోజులపాటు రంగా రంగా వైభవం గా గొరిపర్తి వారి ఇంటి పేరు ఉన్నటువంటి ప్రతి కుటుంబ సభ్యులు కూడా కొంత అమౌంట్ ని వేసుకొని గత కొన్ని వందల సంవత్సరాల నుంచి కొవ్వలి గ్రామంలో యాదవ నగర్ లో వేంచేసి ఉన్నటువంటి గోరిపర్తి అంకమ్మ తల్లి వీరులు కొలవడం జరుగుతున్నదని కొవ్వలి మాజీ ఎంపీటీసీ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొరిపర్తి శ్రీనివాస్ తెలిపారు. ముందు మగ పిల్లవాడు వీరకొలుపు కొలుస్తూ గ్రామమంతా తిరుగుతూ వాయిద్యాలతో డప్పులతో నారాతో కాళ్ళ మీద కొట్టుకుంటూ, పోటా పోటీగా ఊరేగింపు జరుపుకొని వీరుళ్లకు మొక్కులు తీర్చుకొని తధానంతరము వివాహం చేసుకునే సాంప్రదాయము ఉన్నది, గత కొంత సంవత్సరాల క్రితం శ్రీ గొరిపర్తి అంకమ్మ తల్లి సంబరాలు జరుగుతూ ఉండేవి అవి కొంత కాలము ఆగినవి పూజలు చేసి భక్తితో పూజించుకునేవారు కానీ ఈ సంవత్సరం కొవ్వలి గ్రామమే కాకుండా చుట్టుపక్కల గ్రామాలలో చుట్టుపక్కల జిల్లాలలో ఉన్నటువంటి గొరిపర్తి వారి కుటుంబ సభ్యులందరినీ పిలిచి ఈ యొక్క సంబర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనేటట్టుగా కమిటీవారు ఏర్పాటుచేశారు,వారి ఇంటి పేరుఉన్నటువంటి వారు హాజరవుతున్నారు. అని గొరిపర్తి ఇంటి పేరు కలిగిన నాయకులు, కమిటీ సభ్యులు తెలిపారు.

## పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యానందరావు

**కొత్తపేట, మే 31 నవభూమి:**కొత్తపేట మండలం వాడపాలెం,వానపల్లి గ్రామాల్లో జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమంలో పింఛనుదారులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఒకటవ తేదీన సెలవు దినం కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.అదే చంద్రబాబు నాయుడు పరిపాలనకు ముందుచూపుని ఎమ్మెల్యే సత్యానందరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వానపల్లి ప్రెసిడెంట్ పల్లి భీమారావు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బకాయిలు చెల్లించి పనులు పూర్తి చేయాలి








**మాడుగుల జూన్ 1 నవభూమి :**జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ నిధులతో చేపట్టిన రోడ్ల పనులకు,బకాయిలు వెంటనే చేలించాలని అసంపూర్తిగా నిలిచి పోయిన పనులను వెంటనే పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.వెంకన్న డిమాండ్ చేసారు.శనివారం వాలాబు చింతలపూడి పంచాయతీలో అసంపూర్తిగా నిలిచి పోయిన రోడ్లను కాల్వర్ట్ లను పరిశీలించి,గిరిజనులతో కలిసి నిరసన చేపట్టారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వాలాబు పంచాయతీ లో సుమారుగా 12 కోట్లు రూపాయలతో పనులు చేస్తే కేవలం 40 మంజూరు చేసారని అన్నారు.వీరబద్రిపేటలో 84 లక్షలతో మంజూరు అయిన ఎర్త్ వర్క్ చేసి అసంపూర్తిగా నిలిచి పోయిందని తెలిపారు. ఇదే పరిస్థితి అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా 166 కిలోమీటర్ల పొడవున 1,354 రోడ్లు నిర్మాణం పనులు పూర్తి అయ్యాయని , వీటికి రూ.143 కోట్లు కాంట్రాక్టర్లు ఖర్చు చేసారని తెలిపారు. ఇంత వరకు రూ.11 కోట్లు మాత్రమే చెల్లింపులు జరిగాయని అన్నారు.ఇంకా రూ.132 కోట్లు భకాయిలు చేల్లించవలసి ఉందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత గత ఏడాది నవంబరు నుంచి పెద్ద ఎత్తున సిమెంట్, తారు రోడ్లు నిర్మాణ పనులు మొదలయ్యాయని అన్నారు. ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ కింద 189 కిలోమీటర్ల పొడువు గల 1,734 రోడ్ల నిర్మాణ పనులు మంజూరు అయ్యాయని తెలిపారు.పల్లె పండుగ పేరుతో ఎమ్మెల్యేలు మంత్రులు ఇష్టానుసారంగా ప్రారంభోత్సవాలు చేసారని తెలిపారు.ఉపాధి హామీ పథకం కాబట్టి బిల్లులు త్వరగా మంజూరవుతాయన్న ఉద్దేశంతో కాంట్రాక్టర్లు పోటీ పడి మరి గ్రామాల్లో పనులు చేసెసారని తెలిపారు.ఫిబ్రవరి 15 వ తేదీ నాటికి జిల్లాలో 166 కిలోమీటర్ల పరిధిలో 1,354 రోడ్డు నిర్మాణ పనులు పూర్తియ్యాయని తెలిపారు. వీటికి సంబంధించి రూ.143 కోట్లు విడుదల చేయాలంటూ ఉపాధి హామీ పథకం వెబ్సైట్లో బిల్లులు అప్లోడ్ చేశారని అన్నారు. మార్చి నెలాఖరునాటికి నిధులు విడుదల అవుతాయని భావించిన కాంట్రాక్టర్ల కు ఇంత వరకు రూ.11 కోట్లు మాత్రమే బిల్లుల చెల్లింపులు జరిగాయని అన్నారు.ఇంకా రూ.132 కోట్లు చెల్లింపులకు నోచుకో లేదన్నారు. దీంతో మిగిలిన రోడ్ల పనుల్లో కొన్ని ఆగిపోయాయని తెలిపారు.మరి కొన్ని పనులు సగం మధ్యలో నిలిచిపొయాయని అన్నారు. పనులు పూర్తి చేయాలంటూ కాంట్రాక్టర్లకు ఇంజనీరింగ్ అదికారులు నోటీసులు జారీ చేసిన కాంట్రాక్టర్లు దగ్గర డబ్బులు లేక పనులు పూర్తి చేసేందుకు ఆసక్తి చూపడం లేదున్నారు. ఈ ప్రభావం దేవరాపల్లి మండలం వాలాబు చింతలపూడి పంచాయతీ వీరబంద్రిపెట తో మండలంలో అనేక గ్రామాల్లో రోడ్డు పనులు నిలిచిపొయాయని తెలిపారు.ఇదే పరిస్థితి జిల్లా అంతా కనిపిస్తుందని అన్నారు.రాష్ట్రం లో ప్రభుత్వం మారినప్పటి నుండి ఉపాధి హామీ పథకం కింద చేసిన పనులకు కూలీలకు సైతం బిల్లులు రాకపోవడం అన్యాయ మన్నారు.

అసంపూర్తిగా నిలిచిన పనులు పూర్తి చేసేందుకు కాంట్రాక్టర్లు ముఖం చాటేస్తున్నారని అన్నారు.పల్లె పండుగ పేరు చేప్పి రోడ్లు ప్రాంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యేలు మంత్రులు నిద్రపోకుండా బిల్లులు చేల్లుంపులకు ప్రభుత్వంపై ఓత్తిడి తేవాలని , పెండింగ్ పనులు పూర్తి చేసి కాంట్రాక్టర్ల కు భకాయిలు చేల్లించాలను డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమం లో టి.శంకర్ , పి.బీమన్న , సిహెచ్.రాంబాబు , కె.పైడితల్లి , కె.సుదర్శన్ , డి.నూకాలు ,డి.దేముడు ఎరకన్న అదిక సంఖ్య లో గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మనస్సు గెలుచుకున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**ఇరంగంపల్లిలో ఇళ్ల ముందు పారుతున్న మురుగు నీటి మడుగుపై ఎమ్మెల్యే సీరియస్**
**తక్షణం తొలగించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె అధికారులను ఆదేశం**






**అనంతపురం మే 31 నవభూమి :**ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్థానికంగా ప్రజల సమస్యలపై తక్షణం స్పందించి ప్రజల మనస్సు గెలుచుకున్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని కొత్త చెరువు మండలం ఇరగం పల్లి లో శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానికంగా ఇళ్ల ముందు మురుగు నీరు నిలిచి దోమలు ఈగలు వాలి రోగాలు వస్తున్నాయని ప్రజలు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. తక్షణం స్పందించిన ఎమ్మెల్యే వెంటనే జేసిబిని పిలిపించి మురుగు నీటిని తొలగించాలని స్థానిక ఎంపీడీఓ నటరాజ్ , గ్రామ కార్యదర్శి ని ఆదేశించారు. అప్పటికప్పుడే జేసిబి ద్వారా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి దగ్గర ఉండి మురుగు నీటి మడుగును తీయించారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పని తీరుపై ఇరగం పల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

◆ జూన్‌లో తల్లికి వందనం రూ.15 వేలు ◆ ఆగస్టులో మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం ◆ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి





**అనంతపురం మే 31 నవభూమి :**పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. నియోజవర్గం లోని కొత్త చెరువు మండలం నాగిరెడ్డిపల్లి , ఇరగం పల్లి లో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా పేదలకు పింఛన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక కష్టాలు ఉన్నప్పటికీ పేదలకు సకాలంలో పింఛన్ల మంజూరుకు కూటమి ప్రభుత్వం అందజేస్తొందని తెలిపారు. పేదలకు ఈరోజు పింఛన్లు పండుగ వాతావరణం నెలకొందని అన్నారు. ఇంటిలో చదువుకొనే ప్రతి విద్యార్థికి జూన్ మాసంలో రూ.15 వేలు తల్లికి వందనం అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు.ఆగస్టులో మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని వెల్లడించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పకుండా అమలుచేస్తామని పేర్కొన్నారు. ఇరగాం పల్లి నుంచి తలమర్లకు సుమారు 2 .56 కిలోమీటర్లు తారు రోడ్డు రూ.94 లక్షలు మంజురైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తానని , ఏ సమస్య వచ్చినా తనకు నేరుగా లేదా వాట్సాప్ ద్వారా పిర్యాదు చేస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని చెప్పారు. మంచి చేసే ముఖ్యమంత్రి చంద్రబాబుకు, కూటమి ప్రభుత్వానికి ప్రజలు ఆశీస్సులు ఉండాలని కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రం ఆర్థికంగా దివాలా తీసిందని అయినప్పటికీ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తోందని పేర్కొన్నారు. అతి త్వరలో తల్లికి వందనం కింద చదువుకొనే పిల్లల తల్లి ఖాతాలోకి డబ్బులు జమ చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో 18 కోట్లతో రహదారుల నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు . కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రాష్ట్రంలో అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. అనంతరం బుక్కపట్నం మండల కేంద్రంలో కోట వీధిలో ,జానకంపల్లి లో ,పుట్టపర్తి మున్సిపాలిటీలోనీ కర్ణాటక నాగేపల్లి లో పింఛన్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు సాలెక్క గారి శ్రీనివాసులు, మండల కన్వీనర్లు శ్రీనివాసులు ,రామకృష్ణ ,మల్లి రెడ్డి ,ప్రధాన కార్యదర్శి గంగాధర్, మైలే శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో అపన్న హస్తం అందించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్








**దెందులూరు మే 31 నవభూమి:**దెందులూరు నియోజక వర్గ పరిధిలో అనారోగ్య కారణాలతో బాధపడుతున్న 66మంది బాధితులకు అండగా నిలుస్తూ శనివారం ఉదయం దుగ్గిరాల లోని క్యాంపు కార్యాలయంలో దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ రూ.50లక్షల 44వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధితులకు అందచేశారు.. దెందులూరు నియోజకవర్గ పరిధిలోని పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు తెలిపారు. ఈ సందర్భంగా ఆపదలో తమకు అండగా నిలిచిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారికి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు..ఈ కార్యక్రమంలో దెందులూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గారపాటి రామ సీత, మండల పార్టీల అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు) ఈడుపుగంటి అనిల్, మారడానీ రవి, నంబూరి నాగరాజు సహా పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు...

## లిక్కర్ స్కాంలో జగన్ బ్యాచ్‌కి

# జైలు తప్పదు:ఎమ్మెల్యే దగ్గుపాటి

◆ అనంతపురం నియోజకవర్గంలో పింఛన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే ◆ పెద్ద ఎత్తున పాల్గొన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు





**అనంతపురం మే 31 నవభూమి :**గాలి జనార్ధన్ రెడ్డి తరహాలో లిక్కర్ స్కామ్ లో జగన్ అండ్ కో కూడా జైలుకు వెళ్లక తప్పదని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలో శనివారం ఆయన పలు కాలనీల్లో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా నారాయణపురం గ్రామపంచాయితీలోని సోమనాథ్ నగర్ చౌరస్తా నుంచి పింఛన్ల పంపిణీని ప్రారంభించారు. అనంతరం 41వ డివిజన్ లోని హనుమాన్ కాలనీ 60వ సచివాలయం వద్ద పింఛన్లు పంపిణీ చేశారు. ఆతర్వాత 50వ డివిజన్ లోని టి.టి.డి కళ్యాణమండపం వద్ద జరిగిన పింఛన్ పంపిణీలో పాల్గొన్నారు. 44వ డివిజన్ 1వ రోడ్డు ఏడీసీసీ బ్యాంకు వద్ద కూడా పింఛన్లు పంపిణీ చేశారు. ప్రతి నెల సచివాలయం సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పింఛన్ల పంపిణీ చేస్తున్నారా లేదా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. తమకు నెల నెల క్రమం తప్పకుండా ఇంటి వద్దకే పింఛన్లు పంపిణీ చేస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే 3వేల రూపాయలు ఉన్న పింఛన్ ను 4వేలకు పెంచామన్నారు. పూర్తిగా అనారోగ్యానికి గురైన వారికి 15వేల రూపాయలు పింఛన్ ఇస్తున్నట్టు తెలిపారు. జూన్ ఒకటవ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే మే 31 తారీఖునే పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి దగ్గర నుంచి కిందిస్థాయి కార్యకర్త వరకు నేరుగా ఇంటింటికీ వెళ్లి పింఛన్లు ఇస్తున్నామంటే తెలుగుదేశం ప్రభుత్వ చిత్తశుద్ధి ఏంటో ఒకసారి తెలుసుకోవాలన్నారు. వైసీపీ హయాంలో 2వేలు ఉన్న పింఛన్ ను 3వేలు చేసేందుకు ఐదేళ్లు పట్టిందని కామెంట్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసే 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తున్నట్లు తెలిపారు. 200 అన్న క్యాంటీన్లు మళ్లీ ప్రారంభించామన్నారు. ప్రజల భూములను కాజేసే విధంగా ఉన్న ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేసినట్లు వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 7లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొచ్చి 6లక్షల ఉద్యోగాలు కల్పిస్తున్నారని అన్నారు. 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక వాడలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. కడపలో మహానాడు అత్యంత ఘనంగా జరిగిందని 7 నుంచి 8లక్షల మంది జనం పాల్గొన్నారన్నారు. ఇది చూసిన వైసీపీ నాయకులకు మైండ్ బ్లాక్ అయిందన్నారు. అందుకే వారు ఏం చేయాలో తెలియక వెన్నుపోటు దినోత్సవం అంటూ హడావిడి చేస్తున్నారన్నారు. జూన్ 4వ తేదీన తాము విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మైనింగ్ కేసుల్లో గాలి జనార్ధన్ రెడ్డి, రాజగోపాల్, ఐఏఎస్ శ్రీలక్ష్మి వంటి వారు జైలుకు వెళ్లారని గుర్తు చేశారు. అప్పట్లో జగన్ రెడ్డి చేసిన పనుల వల్ల ఐఏఎస్ లు, మంత్రులు కూడా జైలు బాట పట్టారన్నారు. ఇప్పుడు లిక్కర్ స్కాంలో కూడా ధనుంజయ రెడ్డి, గోవిందప్ప తో పాటు వైసీపీ హయంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు చివరకు జగన్ కూడా జైలుకు వెళ్లక తప్పదన్నారు. టీడీపీ హయాంలో ఇలాంటి తప్పులు ఎక్కడ జరగనివ్వలేదన్నారు. రెండు రోజుల క్రితం సచివాలయం ఉద్యోగిని స్థానిక టిడిపి నాయకుడు ఫోన్లో దూషించిన సంఘటన మీద ఖచ్చితంగా చర్యలు ఉంటాయన్నారు. ఉద్యోగుల మీద ఎవరైనా దురుసుగా వ్యవహరిస్తే ఉపేక్షించేది ఉండదన్నారు. ఏ పార్టీ అయినా చర్యలు ఉంటాయన్నారు. ఈ విషయంలో చట్టం తన పని తాను చేసుకెళ్తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బాలస్వామి, ఎమ్మార్వో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చీరాలలో వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరణ

**చీరాల, మే 31 (నవభూమి)** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జూన్ 4న నిర్వహించనున్న "వెన్నుపోటు దినం" నిరసన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను చీరాలలో పార్టీ ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించిన నేతల తీరును ప్రజలకు తెలియజేయడమే ఈ కార్యక్రమ ఉద్దేశమన్నారు. పోస్టర్ ఆవిష్కరణలో బాపట్ల జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ అనుబంధ విభాగాల నేతలు, మండల, టౌన్ పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in


# దివ్యాంగ టీచర్లపై దయలేదు



**ఒంగోలు-నవభూమి :**ఉపాధ్యాయుల బదిలీల్లో దివ్యాంగ టీచర్లపై ప్రభుత్వానికి దయలేకుండా పోయింది. ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతూ చికిత్సపొందుతున్న టీచర్లపై కనికరం కరువైంది. గతంలో జరిగిన బదిలీల్లో 40శాతం వైకల్యం ఉన్న వారు, ప్రాణాంతక వ్యాధులకు చికిత్సపొందుతున్న వారిని ప్రాధాన్యత కేటగిరీలో చేర్చి బదిలీల్లో మొదటిగా స్థానాలు కోరుకునేందుకు అవకాశం ఇచ్చారు. అప్పట్లో కొందరు బోగస్ వైద్య ధ్రువీకరణ పత్రాలతో లబ్ధిపొందారన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో ప్రస్తుతం జరుగుతున్న బదిలీల్లో నిబంధనలను కఠినతరం చేశారు. 80శాతానికిపైన శారీరక వైలక్యం ఉన్నవారు, 100శాతం దృష్టి లోపం ఉన్న టీచర్లకు బదిలీల్లో మొదటి ప్రాధాన్యం ఇచ్చారు. అంటే బదిలీల్లో పాయింట్లతో సంబంధం లేకుండా వారు కోరుకున్న స్థానాలను కేటాయిస్తారు. 75శాతం దృష్టి లోపం, 70 నుంచి 79శాతం శారీరక వైకల్యం, 70శాతం వినికిడి లోపం ఉన్నవారికి రెండో ప్రాధాన్యత ఇచ్చారు. పునర్వివాహం చేసుకోని వితంతువులు, క్యాన్సర్, ఓపెన్ హార్ట్ సర్జరీ, అవయవ మార్పిడి, మేజర్ న్యూరోసర్జరీ, బోన్‌టిబి, కిడ్నీ మార్పిడి, డయాలసిస్, స్పైనర్ సర్జరీ చేయించుకొని చికిత్స పొందుతున్న వారికి కూడా ప్రాధాన్యత కేటగిరీలో స్థానం కల్పించారు. టీచర్ల స్పౌజ్ పిల్లలు మానసిక సమస్యలతో బాధపడుతూ చికిత్స పొందుతుంటే వారికి కూడా ప్రాధాన్యత కేటగిరీ బదిలీకి అవకాశం ఇచ్చారు. అయితే బదిలీల్లో అంతా గందరగోళం నెలకొంది. విపరీతమైన ఆంక్షలతో వ్యాధిగ్రస్థులు, దివ్యాంగులైన టీచర్లు ఇబ్బంది పడుతున్నారు.

## ఉపాధి హామీ పనుల తనిఖీల్లో సర్పంచ్ఈశ్వరి



**ఉప్పలగుప్తం (నవభూమి)** ఉప్పలగుప్తం మండలం కూనవరం గ్రామపంచాయతీ పరిధి నందు గ్రామ సర్పంచ్ వాకపల్లి ఈశ్వరి సత్యనారాయణ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులపై పర్యవేక్షణ చేసి ఉపాధి హామీ మస్టర్లను పరిశీలన చేస్తూ ఉపాధి హామీ శ్రామికులకు పలు సూచనలు చేశారు. అలాగే ఉపాధి శ్రామికులు సర్పంచ్ఈశ్వరినీ ఉపాధి పనులు చేసి నెలరోజులు కావస్తున్నది మా ఎకౌంట్లో డబ్బులు వేయాలని కోరారు సర్పంచ్ ఈశ్వరి మాట్లాడుతూ ఉన్నతి అధికారులు దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు శ్రామికులకు, రైతులకు నాలా ద్వారా వెళ్లి నీళ్ల ఇబ్బందులు లేకుండా నా శుభ్రం చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ బి. దేవానందం మరియు ఉపాధి హామీ మేట్లు వాకపల్లి వెంకటలక్ష్మి. మద్దిల వెంకటలక్ష్మి ఉపాధి హామీ శ్రామికులు పాల్గొన్నారు.

## చల్ల చింతలపూడిలో వాటర్ ట్యాంకు శంకుస్థాపన చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని





**దెందులూరు మే 31 నవభూమి :**ప్రజలందరికీ సురక్షితమైన అందించేందుకు చర్యలు తీసుకున్నామని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు. శనివారం దెందులూరు మండలం చల్ల చింతలపూడి శివారు కొత్త కమ్మవారిగూడెంలో నూతనంగా నిర్మించనున్న వాటర్ ట్యాంకు కు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్థానిక నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుసులూరి ప్రసాద్, పుసునూరు యుగంధర్, తూంపాటి ఆంజనేయులు, పుసులూరి బుజ్జిబాబు టిడిపి నాయకులు తో కలిసి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వాటర్ ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం చల్ల చింతలపూడి యాదవుల పేటలో మండల పార్టీ టిడిపి కార్యదర్శి నాగన బోయిన సత్యనారాయణ, మాజీ సర్పంచ్ ముమ్మడి మోహనరావు, గ్రామ టిడిపి అధ్యక్షుడు వేమన రాము గౌడ్, టిడిపి సీనియర్ నాయకులు మోదుమూడి రాంబాబు, మోదుగుమూడి పండు, యర్రంశెట్టి నాగరాజు తదితర టిడిపి నాయకులతో కలిసి యాదవుల పేటలో వాటర్ ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత కమ్మ శివరామకృష్ణ దెందులూరు మండల తెలుగు యువత అధ్యక్షులు మోతుకూరి నాని బాబు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్, మిల్లు బాబు, క్లస్టర్ ఇంచార్జ్ బొడ్డేటి మోహన్ బాబు గారపాటి కొండయ్య చౌదరి ఇప్పిలి వెంకటేశ్వరరావు యలమర్తి శ్రీనివాస్, పలుగురు టిడిపి నేతలు ఉన్నారు.

## నూతన ప్రభుత్వంలో ఒకరోజు ముందే పింఛన్ పంపిణీ



**దెందులూరు మే 31 నవభూమి :**తెలుగుదేశం కూటమి ప్రభుత్వ అధికారులు రాగానే ఒకరోజు ముందుగానే పింఛన్ తో పాటు అన్ని రకాల పెన్షన్లను తమ ప్రభుత్వం అందిస్తుందని నాయి బ్రాహ్మణుల సంక్షేమ సేవా సమితి దెందులూరు నియోజకవర్గ అధ్యక్షులు కొప్పాక వెంకటేశ్వరరావు కొండ అన్నారు. దెందులూరు మండలం గాలాయగూడెం అక్కిరెడ్డిగూడెం గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూజారి శ్రీనివాసరావు, దూదేపల్లి రమేష్ బాబు పూజారి వెంకటరత్నం నాయుడు పూజారి రాజశేఖర్, పూజారి టాగూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మద్దా దయానందరాజు, పూజారి దుర్గారావు టిడిపి జనసేన కూటమి నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి అధికారులతో పింఛన్లు లబ్దిదారులకు అందజేశారు.

## ఘనంగా టిడిపి నేత నున్న శివ భవాని జన్మదిన వేడుకలు

**దెందులూరు మే 31 నవభూమి :**పోతునూరు తెలుగు యువత నాయకుడు నున్న శివ భవాని జన్మదిన వేడుకలు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. పోతులూరి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నున్న లక్ష్మణ్ బాబు క్లస్టర్ ఇంచార్జ్ బొడ్డేటి మోహన్ బాబు, టిడిపి నేత డొక్కు వెంకటేశ్వరరావు, తలారి దన్యకుమార్, తోట సురేష్, చలసాని రాంబాబు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో నున్న శివ భవాని జన్మదిన వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నున్న శివభావానికి శుభాకాంక్షలు తెలిపారు.



# పొగాకు వాడకం ఆరోగ్యానికి హానికరం

**అనంతపురం మే 31 నవభూమి :**ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం మే 31 సందర్భంగా శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఈ. బి. దేవి జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుంచి తెలుగు తల్లి కూడలి వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారందరి చేత పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సిగరెట్టు మరియు ఇతర పొగాకు సంబంధింత ఉత్పత్తుల యొక్క వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి వివరించారు. ప్రజలందరూ మంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని పొగాకు మరియు వాటి ఉత్పత్తులకు దూరంగా ఉండాలని తెలియజేశారు . పొగాకు వినియోగం వల్ల పర్యావరణ కాలుష్యం అవుతోందని మరియు మనిషి యొక్క ఆయుష్ క్షీణిస్తోందని కావున పొగాకు ఏ రూపంలో వాడినా అది మానవాళి ఆరోగ్యాన్ని క్షీణింప చేస్తుందన్నారు. ప్రభుత్వ , ప్రైవేటు ప్రైవేట్ విద్యాసంస్థల పరిధిలో ఉన్న దుకాణాలలో సిగరెట్ మరియు ఇతర పొగాకు ఉత్పత్తులను అమ్మకూడదని తెలియజేశారు. అతిక్రమించిన వారిపై చట్టం ప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుంది అన్నారు. పొగాకు నియంత్రణ కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్ నారాయణస్వామి మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్తంగా ధూమపానం వినియోగంలో భారతదేశం రెండవ స్థానంలో ఉంది అలాగే దేశంలో సంభవించే అత్యవసర మరణాలలో ప్రతి వంద మందిలో పదిమంది బాధ్యులుగా ఉన్నారన్నారు. 15 నుంచి 24 సంవత్సరముల వయసు పిల్లలలో ప్రతి ఎనిమిది మందిలో ఒకరు సిగరెట్ ఇతర పొగాకు సంబంధిత ఉత్పత్తులను వాడుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయన్నారు . ఇలా యువత మారకద్రవ్యాలకు అలవాటు పడడం వల్ల దేశ భవిష్యత్తు అగమ్య గోచరం కానున్నది అన్నారు.సిగరెట్ వాడడం వలన అందులో ఉన్న నాలుగు వేల రకాల రసాయనాలు మనిషి యొక్క అవయవాలపై ప్రభావం చూపించి క్యాన్సర్ కు ముఖ్యంగా నోరు, గొంతు, ఊపిరితిత్తులు , జీర్ణాశయ జననేంద్రియ అవయవ క్యాన్సర్ కు కారణమవుతున్నాయి అని పేర్కొన్నారు. బహిరంగ ధూమపానము చేసిన మరియు ప్రభుత్వ కార్యాలయాల పరిధిలోని 100 గజాల లోపు ఎవరైనా దుకాణాలలో పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జరిమానారూ:200 విధించడం జరుగుతుందని, పొగాకు ఉత్పత్తులపై ఎటువంటి ప్రచారం నిర్వహించరాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి గిరిజ మనోహర్ , మలేరియా అధికారి ఓబులు, డెమో సిబ్బంది త్యాగరాజు, గంగాధర్ , యన్ హెచ్ యం సిబ్బంది కిషోర్ కుమార్ , ఫణి మరియు జిల్లా పొగాకు నియంత్రణ సోషల్ వర్కర్ శ్రీరాములు, ఎన్సీడీ సిబ్బంది జిల్లా ఫ్లో రోసిస్ కన్సల్టెంట్ ఆంజనేయులు, ప్రేమ్,కిషోర్, శశి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

డియంహెచ్ ఓ .డా ఈ బి.దేవి




# సమగ్ర అభివృద్ధి దిశగా దెందులూరు

**దెందులూరు మే 31 నవభూమి :**కోటి రూపాయల పైగా నిధులతో దెందులూరు మండలంలోని పలు గ్రామాల్లో ఓవర్ హెడ్ స్టోరేజ్ రిజర్వాయర్ల నిర్మాణా పనులకు శంకుస్థాపన చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర మాట్లాడుతూ, "గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్ర ప్రగతి తో పాటు గ్రామాల అభివృద్ధి సంక్షేమం కూడా నిర్లక్ష్యానికి గురయ్యాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర అభివృద్ధి తో పాటు గ్రామాల్లోని సమస్యలను పరిష్కరిస్తూ పల్లెలను ప్రగతి బాట పట్టించేందుకు కృషి చేస్తున్నామని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా దెందులూరు మండలంలోనిలి సోమవరప్పాడు, చల్ల చింతలపూడి మరియు గాలాయగూడెం పంచాయతీలోని నాగుల దేవుని పాడు గ్రామాల్లో ప్రజల త్రాగునీటి కష్టాలను తీర్చడం కోసం దాదాపు కోటి రూపాయల పైగా నిధులను వెచ్చించి జలజీవన్ మిషన్ పథకం ద్వారా ఓవర్ హెడ్ స్టోరేజ్ రిజర్వాయర్ల నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందని , రాబోయే మూడు నెలల కాలంలో నిర్మాణ పనులను కూడా పూర్తి చేసి సత్వరమే ప్రజల త్రాగునీటి కష్టాలను తీర్చి ప్రజలకు మెరుగైన అభివృద్ధి సంక్షేమ పాలన అందించడానికి కృషి చేస్తున్నామని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు తెలిపారు.. అదేవిధంగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ జగన్ ప్రవేశపెట్టిన ఎండియు వాహనాలను కూటమి ప్రభుత్వం రద్దుచేసి ప్రజలందరికీ కూడా పాత విధానంలోనే రేషన్ షాపుల వద్ద రేపటి నుంచి రేషన్ సరుకులు ఇవ్వడం జరుగుతుందని తద్వారా గతంలో ఇబ్బందులు పడినటువంటి సమస్యలు ప్రజలకు పునరావృతం కాకుండా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని , వృద్ధులకు మరియు దివ్యంగులకు వారికి ఇంటి వద్దకే రేషన్ సరుకులు పంపిణీ చేసేలాగా కూడా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు తెలిపారు...ఈ కార్యక్రమంలో





దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు), తెలుగు యువత అధ్యక్షులు మోతుకూరి నాని, ఎమ్మార్వో సుమతి, ఎంపీడీఓ శ్రీదేవి, సహా కూటమి నాయకులు గారపాటి కొండయ్య చౌదరి, కమ్మ శివరామకృష్ణ , ఇప్పిలి వెంకటేశ్వరరావు, పరసా వెంకట రావు, ఎలమర్తి హేమ శ్రీనివాస్, సహా పలువురు క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జులు, గ్రామ పార్టీల అధ్యక్షులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు..

### నాన్ ట్రైబల్ ఆక్రమా కట్టడాలు తొలగించి

# వారిని ఏజెన్సీ నుంచి పంపి వేయాలి

◆ ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను డిమాండ్



**ఎటపాక-నవభూమి :**ఐదవ షెడ్యూల్ భూభాగంలో 1/70 చట్టం అమల్లో ఉన్నప్పటికీ 1970 తర్వాత గిరిజనయేతరులు ఏజెన్సీలోకి విచ్చలవిడిగా అక్రమంగా చట్టాన్ని ఉల్లంఘించి వ్యాపారాల కోసం వలస వచ్చి వ్యాపార దుకాణాలు, అక్రమ ఇంటి నిర్మాణలు, ఏజెన్సీ భూములను, ప్రభుత్వ భూములను, ఆదివాసి భూములను, ఏజెన్సీ మండల కేంద్రం లో ఆర్ అండ్ బి స్థలాలను, పంచాయితీ భూములను ఆక్రమించి నివసిస్తూ ఉండటమే కాకుండా ఎంతో మంది ఆదివాసి భూములను లాక్కోవడం జరిగింది .అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతంలో విద్య ఉద్యోగ ఉపాధి ఫలాలను కూడా ఆదివాసులకు దక్కకుండా చేస్తున్నారు అని ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను ఆవేదన వ్యక్తపరిచారు. ఆదివాసీల పోరాట ఫలితంగా దశాబ్దల కాలం తర్వాత ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు స్పందించి ఏజెన్సీ ప్రాంతంలో మండల కేంద్రాల్లో ప్రధాన రహదారులకు ఇరువైపులా భూములను ఆక్రమించుకొని వ్యాపారం చేసుకుంటూ చట్టానికి విరుద్ధంగా నివసిస్తున్నటువంటి వారిపై చర్యలు తీసుకోవడం హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు. ఆదివాసి సంక్షేమ పరిషత్ ఎన్నో ఏళ్లపాటు నాన్ ట్రైబల్స్ అక్రమ కట్టడాలపై, 1/ 70 చట్టం అమలుపై నిరంతర పోరాటం కొనసాగిస్తుందని, దాని ఫలితమే నేడు అక్రమ కట్టడాలు తొలగింపని అక్రమ కట్టడాలు తొలగించడానికి ఉద్యమించిన ప్రతి ఆదివాసికి ఇతర ఆదివాసి సంఘాలకు, ఇప్పటికైనా స్పందించిన ప్రభుత్వానికి, ప్రభుత్వ అధికారులకు కూడా ఉద్యమ అభినందనలు అని ఆయన తెలియజేశారు. ఆక్రమాలు తొలగించినప్పటికీ నాన్ ట్రైబల్స్ ఏజెన్సీ ప్రాంతాన్ని వీడకుండా అమాయక ఆదివాసులను మభ్యపెట్టి వాళ్ళ భూముల్లో తిష్ట వేసి బినామీ పేరుతో అక్రమ కట్టడాలు కట్టి ఏజెన్సీ లోనే నివసించే ప్రమాదం ఉంది. కావున తక్షణమే వాళ్ళందరినీ వాళ్ళ సొంత మైదాన ప్రాంతాలకు తరలించాలని , 1959-1/59, 1970 -1/70 ఎల్ టి ఆర్ చట్టం నీ ఉల్లంఘించి ఎవరైతే ఏజెన్సీ ప్రాంతానికి వచ్చి ఆదివాసి భూములను కొల్లగొడుతూ, ప్రభుత్వ భూములను ఆక్రమిస్తూ, అక్రమంగా వ్యాపారాలు చేస్తూ, ఏజెన్సీలో నివసిస్తున్నారో వారిపై ఆదివాసి సంక్షేమ పరిషత్ పోరాటం ఆగదు అని ఆయన అన్నారు. ఇప్పటికైనా వలస గిరిజనేతరులు తమ అక్రమాలను ఆపకపోతే ఇంతకు ఇంత అనుభవిస్తారని ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. ఎటువంటి ఒత్తిళ్లకు తలొగ్గ కుండ అక్రమాలను కూలుస్తున్నటువంటి అధికారులకు రక్షణగా ఉంటున్నటువంటి పోలీస్ శాఖ కి ప్రత్యేక అభినందనలు అని ఆయన తెలిపారు. ఇటువంటి మంచి కార్యాన్ని ఎవరైనా రాజకీయ పార్టీలు తరఫున అడ్డుకోవాలని చూస్తే భవిష్యత్తులో వాళ్లకి రాజకీయ భవిష్యత్తు ఉండదని ఆయన హెచ్చరించారు. ప్రస్తుతం రంపచోడవరం ఐటీడీ పరిధిలో కొనసాగుతున్నటువంటి అక్రమాల తొలగింపు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐదో షెడ్యూల్ భూభాగంలోని అన్ని నాన్ ట్రైబల్ అక్రమాలు తొలగింపు కొనసాగాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అక్రమాలు తొలగించిన గిరిజన యేతరుల యొక్క ఏజెన్సీలోని గుర్తింపు కార్డులను ఏజెన్సీలో వాళ్ళు పొందుతున్న పథకాలను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే నాన్ ట్రైబల్స్ ఆధీనంలో ఉన్న ఆదివాసి వ్యవసాయ భూములను కూడా ఆదివాసులకు ఇప్పించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు . భవిష్యత్తులో ఏజెన్సీ చట్టాలు అమలుకై ఆదివాసి సంక్షేమ పరిషత్(274/16) నిరంతర పోరాటం కొనసాగిస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ పోరాటంలో ప్రతి ఆదివాసి కూడా రాజకీయాలకు అతీతంగా తమ రాజ్యాంగ హక్కులు కాపాడుకోవడం కోసం కలిసి రావాలని పిలుపునిచ్చారు.

### బద్వేల్ టిడిపి కార్యాలయంలో

# గ్రీవెన్స్ కార్యక్రమం ప్రజల సమస్యల పరిష్కారానికి రితేష్ రెడ్డి హామీ

**కాశినాయన మే 31 ( నవభూమి) :**బద్వేల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ రితేష్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున వచ్చిన ప్రజల నుంచి సమస్యలను విని, అర్జీలు స్వీకరించారు.ప్రజల వినతులను నిశితంగా పరిశీలించిన రితేష్ రెడ్డి గారు, వాటిని సంబంధిత అధికారులకు ఫార్వర్డ్ చేసి త్వరితగతిన పరిష్కరించేందుకు తాను కట్టుబడి ఉన్నానని తెలిపారు. ప్రజల సంక్షేమమే తమ పార్టీ లక్ష్యమని, ప్రతి ఒక్కరి సమస్యను నిశితంగా పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



## ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ చేస్తున్న టిడిపి నేతలు



**అమలాపురంరూరల్( నవభూమి) :**అమలాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే ఆనందరావు ఆధ్వర్యంలో ప్రియతమ కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆశీసులు తో ఇంటి ఇంటికి పెన్షన్ పంపిణి కార్యక్రమంలో సాకుర్రు సచివాలయ సిబ్బందితో ప్రజలకు పెన్షన్ పంపిణి జ అమలాపురం రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు చోల్లంగి సాయిబాబు ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు. అమలాపురం నియోజవర్గం టీడీపీ క్లస్టర్ 2 ఇంచార్జ్ పొలమూరి ధర్మపాల్ పాల్గొని ధర్మ పాల్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా ప్రజలకు మేలు చేసి ప్రతి నిమిషం దేశంలో ముఖ్యమంత్రిలో మహా మేధావి నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఒక ఏడాది అవుతున్న ప్రజల్లో ఎంతో సంతోషంగా ఉన్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు బండారు వెంకటేశ్వరరావు. ముత్తాబత్తుల రమణ. దొమ్మటి సత్తిబాబు. నూకల సూర్యచంద్రరావు. తదితరులు.పాల్గొన్నారు.

## రచయితగా గౌరవ డాక్టరేట్ అందుకున్న మురళీమోహన్ రాజు



**నెల్లూరు,మే 31,(నవభూమి)::**ఇంటర్నేషనల్ అచీవ్ మెంట్ అవార్డ్స్ మరియు ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమి,రియల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం తమిళనాడు రాష్ట్రం హోసూరులోని ఫార్చున్ హోటల్ నందు వివిధ రంగాలలో ప్రతిభ కనపరిచిన ప్రముఖులకు గౌరవ డాక్టరేట్ ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లూరుకు చెందిన బహుముఖ ప్రజ్ఞాశాలి,పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు,సామాజిక వేత్త,ప్రముఖ రచయిత మురళీమోహన్ రాజు రెండు తెలుగు రాష్ట్రాల్లో అనేక సాహిత్య,సాంస్కృతిక,సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మురళీమోహన్ రాజు గత 18 సంవత్సరాలుగా చేస్తున్న సాహిత్య సేవల్ని గుర్తిస్తూ సాహిత్య రంగంలో గౌరవ డాక్టరేట్ అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో విశ్రాంత అసిస్టెంట్ జడ్జి డాక్టర్ జె. హరిదాస్,కరాటే వరల్డ్ రికార్డు హోల్డర్ డాక్టర్ కరాటే శ్రీనాథ్,విశ్రాంత అసిస్టెంట్ కమీషనర్ డాక్టర్ లయన్ ఎస్.బి..చబ్బి, విశ్రాంత డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ బి.ఎస్. అంగడి,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశలోనే యోగాను అలవర్చుకోవాలి

### అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీ ప్రాంగణంలో యోగాంధ్ర కార్యక్రమంలిఎల్




**అనంతపురం, మే 31 నవభూమి :**అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీ ప్రాంగణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డియంహెచ్ఓ డా. ఈబి.దేవి, ఆయుష్ అధికారులు డా.రామ్ కుమార్, డా.లాల్యా నాయక్, యోగా గురువులు కృష్ణవేణి, గురురాజా, డెమో త్యాగరాజ్, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అనిల్ కుమార్ మరియు యూనివర్సిటీ అధికారులు, ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు, ప్రొఫెసర్ హనుమాన్ కేనడి, డా కేశవరెడ్డి, డా.సపాన్ సిండే వారి సిబ్బంది, పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా డియంహెచ్ఓ మాట్లాడుతూ యూనివర్సిటీ ఉద్యోగులు అందరూ యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయడం సంతోషకరమని, ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో కేంద్ర మరుయు రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలందరూ యోగ చేయడం వల్ల ఎంతటి రోగాలనైనా మన శరీరం తట్టుకుంటుందని, మనమందరం ఆరోగ్యంగా ఉండి మన కుటుంబాన్ని పోషించుకోగల మనో ధైర్యం, సంకల్పం ఇలాంటి యోగాతోనే సాధ్యమవుతుందన్నారు. యూనివర్సిటీ విద్యార్థులు అందరూ యోగ వైపు మరలేల చూడాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి, విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కి, అలాగే ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఆదేశాలు ఇచ్చిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ కి యూనివర్సిటీలో కారక్రమం నిర్వహించడానికి సహకరించిన వైస్ ఛాన్సలర్ కి ధన్యవాదాలు తెలిపారు.

## పేదల కళ్ళల్లో ఆనందమే కూటమి లక్ష్యం



**అనంతసాగరం-నవభూమి :** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పిలుపుమేరకు నెల్లూరుపార్లమెంట్ తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి ప్రభాకర్ నాయుడు అనంతసాగరం మండలంలోని మినిగల్లు పంచాయితీ లక్కరాజుపల్లి గ్రామపరిధిలో శనివారం లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానిక టిడిపి మండల కన్వీనర్ మెట్టుకూరు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ బలోపేతం కోసం నిరంతరం సైనికుల్లా శ్రమిస్తామని, జూన్ నెలలో తల్లికి వందనం, రైతులకు 20,000 నగదు, ఆగస్టులో బస్సు ప్రయాణ పథకం లాంటి పథకాలను పేదల కళ్ళల్లో ఆనందం కోసమే పలు పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తుందని ఈ సందర్భంగా కొనియాడారు.

# ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం



**ఒంగోలు-నవభూమి)**నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోంది. ఇప్పటికే పింఛన్ల పెంపుపై తొలి సంతకం చేయగా, ఇటీవల ఉచిత సిలిండర్ల పంపిణీ పథకాన్ని అమలు చేసింది. తాజాగా కడపలో జరిగిన టీడీపీ మహానాడు వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళలకు మరో శుభవార్త చెప్పారు. ఈ ఏడాది ఆగస్టు 15 నుంచి రాష్ట్రంలోని మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు ప్రకటించారు. ఒకవైపు లోటు బడ్జెట్, ప్రభుత్వ ఖజానాపై భారం పడుతున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. జిల్లాలో సుమారు 26లక్షల మంది వరకు జనాభా ఉన్నారు. అందులో సగానికిపైగా మహిళలే ఉన్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ఆ ప్రకారం 13లక్షల మంది మహిళలకు రాష్ట్రంలో ఎక్కడికైనా బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే అవకాశం లభించనుంది.ఆర్టీసీపై ఆర్థిక భారం.. అయినా అమలుప్రకాశం రీజియన్‌లో ఒంగోలు, మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు, పొదిలి డిపోలు ఉన్నాయి. వాటి పరిధిలోని 866 గ్రామాలకు అనుసంధానంగా 20 బస్ స్టేషన్లు ఉన్నాయి. అలాగే 484 ఆర్టీసీ బస్సులు ఉండగా వాటిలో 95 అద్దె ప్రాతిపదికన (హయ్యర్) నడుస్తు న్నాయి. ఈ బస్సులన్నీ రోజుకు 2లక్షల కిలోమీటర్లు ప్రయాణికుల కోసం రాకపోకలు సాగిస్తున్నాయి. అందులో1.5లక్షల మం ది ప్రయాణిస్తున్నారు. దీంతో రోజుకు రీజియన్‌కు రూ.77.51లక్షల ఆదాయం వస్తోంది. అందులో సగం మంది మహిళలు ఉన్నారు.

## గోపన్నపాలెంలో వాటర్ ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే చింతమనేని





**దెందులూరు మే 31 నవభూమి :**మండలంలోని గోపన్న పాలెం గ్రామ పరిధిలో కొత్తపల్లి మరియు గోపన్నపాలెం రెండు చోట్ల ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా వాటర్ ట్యాంక్ నిర్మాణానికి దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. దెందులూరు మండలం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు మోతుకూరి నాని బాబు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతా సుబ్బారావు, టిడిపి సీనియర్ నాయకులు మారగాని సత్యనారాయణ, తెలుగు యువత నాయకుడు బొర్రా చందు, టిడిపి నాయకులు ఏనుగు కేబుల్ శీను, సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు చమ్మలమూడి రాము, మాజీ సర్పంచ్ కొండేటి హనుమంతు,, తోట రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ కోలాంటి దుర్గా భవాని ప్రసాద్, పలువురు టిడిపి నేతల ఆధ్వర్యంలో దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నేతలు జనసేన భాజపా నాయకులు పాల్గొన్నారు.

## ఏలూరిలో ఉచిత కంటి వైద్య శిబిరం: 214 మందికి కళ్లజోళ్ళు, మందుల పంపిణీ





**దర్శి, మే 31 (నవభూమి)** పేద ప్రజలకు నిత్యం ఆరోగ్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సారథ్యంలో మరోసారి సానుకూల సేవా కార్యక్రమం చేపట్టారు. ఇటీవల చెరుకూరులో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో శస్త్ర చికిత్సలు చేయించుకున్న 214 మందికి శనివారం ఆయన క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ వైద్య శిబిరాన్ని నోవా గ్రూప్స్ మరియు గ్రీన్స్ స్పార్క్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించాయి. పరీక్షల సందర్భంగా పాల్గొన్న వైద్యులు రోగులకు బీపీ, షుగర్ వంటి ప్రాథమిక పరీక్షలు నిర్వహించారు. అనంతరం అవసరమైన కళ్లజోళ్ళు పంపిణీ చేయడమే కాకుండా, ఉచిత మందులు కూడా అందించారు.ఈ కార్యక్రమంలో గుంటూరుకు చెందిన ప్రముఖ కన్ను వైద్య సంస్థ పెద్ద కాకాని శంకర్ కంటి ఆసుపత్రి వైద్యులు పాల్గొని సేవలందించారు. వైద్య శిబిరంలో లబ్ధిదారులు ఈ సేవలను సంతృప్తిగా స్వీకరించారు.ప్రతి నెలా ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తామని, పేద ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం, సేవా సంస్థల సహకారంతో ముందంజలో ఉంటామని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు.

## నేడు ప్రతిష్ఠాత్మకంగా సీఏల క్రికెట్ టోర్నీ

### ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దగ్గుపాటి..




**అనంతపురం మే 31 నవభూమి:**అనంతపురం చార్టర్డ్ అకౌంటెంట్స్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం క్రికెట్ టోర్నీ జరగనుంది. నగరంలోని ఆర్డీటీ స్టేడియం రెండవ మైదానంలో ఉదయం 8 గంటలకు ఈ టోర్నీ ప్రారంభం కానుంది. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై టోర్నీని ప్రారంభించనున్నారు. చార్టర్డ్ అకౌంటెంట్లతో పాటు బ్యాంకర్లు, డాక్టర్ల మధ్య మ్యాచులు జరగనున్నాయి. వల్లభ డెవలప్పర్స్, బౌన్స్ కిడ్స్ క్లబ్ అండ్ గేమ్ జోన్ సహకారంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఈ టోర్నీలో విన్నర్స్, రన్నర్స్ జట్లకు ఆదివారం సాయంత్రం బహుమతులు ప్రదానం చేయనున్నారు. కాగా, టోర్నీకి సంబంధించిన పోస్టర్ ను నగరంలోని అర్బన్ టీడీపీ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నేషనల్ కౌన్సిల్ మెంబర్ గుత్తా ప్రభాకర్ నాయుడు, టోర్నీ నిర్వాహకులు మధు, సుధీర్ కుమార్, స్పందేష్ పాల్గొన్నారు.

## కాకాణి గోవర్ధన్ రెడ్డిని నెల్లూరు సెంట్రల్‌జైల్లో పరామర్శించిన

# సజ్జల రామకృష్ణారెడ్డి,పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

**నెల్లూరు,మే 31,(నవభూమి)::**నెల్లూరు సెంట్రల్ జైల్లో ఉన్న కాకాణి గోవర్ధన్ రెడ్డిని వైఎస్ఆర్సిపి పిఎసి కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి,ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డితో కలిసి పరామర్శించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి కాకాణి కుటుంబానికి అండగా ఉంటామన్న విషయాన్ని సజ్జల రామకృష్ణారెడ్డి గోవర్ధన్ రెడ్డికి తెలియజేశారు.అనంతరం జైల్ ఆవరణలోసజ్జల రామకృష్ణారెడ్డి,పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మేరిగ మురళీధర్,కిలివేటి సంజీవయ్య,ఆనం విజయకుమార్ రెడ్డితో కలిసి పాత్రికేయులతో మాట్లాడారు. చంద్రబాబు నాయుడు ఈ రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ.. ప్రతిపక్ష నేతలపై ఇష్టారాజ్యంగా కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు.ఈరోజు చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించారని అన్నారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిపై పెట్టిన అక్రమ కేసు అందుకు నిదర్శనమేనన్నారు.ఆధారాలు లేకుండా ఎవరో ఒకరి చేత అబద్ధపు వాంగ్మూలం నమోదు చేసి,కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులు బనయిస్తుందన్నారు.కూటమి ప్రభుత్వం పెడుతున్న తప్పుడు కేసులు మూలంగా .. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రోజురోజుకీ బలపడుతుందన్నారు.ఈరోజు కూటమి ప్రభుత్వంలో పోలీసు వ్యవస్థ



వ్యవహరిస్తున్న తీరు.. విమర్శలకు తావిస్తుందన్నారు.కాకాని గోవర్ధన్ రెడ్డి లాంటి సీనియర్ నాయకులు గొంతు విప్పి ప్రభుత్వ అక్రమాలను ప్రశ్నిస్తున్నారనే నెపంతోనే.. ఆయనపై అక్రమ కేసు బనయించారని అన్నారు.ఇలా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులందరిని ఏదో ఒక విధంగా అరెస్టు చేసి ప్రతిపక్షాన్ని లేకుండా చేయాలనే ఆలోచనతో తెలుగుదేశం పార్టీ ఇలాంటి కుట్రలన్ని పన్నుతుందన్నారు. ఇలాంటి నిరంకుశత్వ విధానాలను అవలంబిస్తే.. రాబోయే రోజుల్లో.. తెలుగుదేశం పార్టీ తీవ్ర పరిణామాలను ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యోగా సాధన వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు

◆ పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలి:జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి





**బాపట్ల-నవభూమి :**యోగ సాధన వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, అందరూ యోగ సాధన చేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు.శనివారం,యోగాంధ్ర క్యాంపెయిన్లో భాగంగా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాచీన భారతదేశం గర్వించదగినటువంటి ప్రక్రియ యోగా ప్రక్రియ అని ఆయన అన్నారు. మన పూర్వీకులు, మహర్షులు వేల సంవత్సరాల క్రితం యోగాను అభివృద్ధి చేసి ఒక పార్శ్యాంశంగా ఒక పరంపర కొనసాగే విధంగా ప్రపంచానికి అందించారని ఆయన అన్నారు. యోగ అనే ప్రక్రియను సంకల్పించుకొని తమ జీవితంలో దైనందిన భాగంగా చేసుకోవాలని ఆయన అన్నారు. జీవితకాలం అంతా ఈ యోగాను అనుసరిస్తూ,



చేస్తూ వారి జీవితాన్ని ఆరోగ్య పరంగా తీర్చిదిద్దుకోవడానికి పనికివచ్చే సాధన అని అన్నారు. సైన్సు,సాంకేతికత లేని రోజులలో మన పూర్వీకులు వేల సంవత్సరాల క్రితం దీనిని ఎలా అభివృద్ధి చేశారు అనేది మనందరిని ఆశ్చర్యానికి గురి చేస్తుందని ఆయన అన్నారు. వారు ఆ రోజుల్లో ఏ విధమైన ఆచార వ్యవహారాలలో ఉన్నారో, ఏ విధమైనటువంటి పరిస్థితులు ఇటువంటి గొప్ప ప్రక్రియను కనిపెట్టడానికి దోహదం చేశాయో ఈ ప్రక్రియ ఒక పరంపరగా మన దేశంలో పౌరులందరికీ సంక్రమించిందని ఆయన అన్నారు. మంచి ఆరోగ్యాన్ని,మంచి జీవన సరళిని మెరుగుపరుచుకోవడానికి యోగాను అలవర్చుకోవాలని ఆయన అన్నారు. యోగా సాధన వలన చాలా ప్రయోజనాలు ఉన్నాయని ఆయన అన్నారు. యోగ సాధన వల్ల ఇమ్యూనిటీ శక్తి పెరుగుతుందని ఆయన అన్నారు. జీవనశైలిలో వైరస్, బ్యాక్టీరియా, ఫంగస్, ప్రోటోజువా మొదలగు వాటి వలన సంక్రమించే వ్యాధులను ఈ యోగా సాధన వలన కొంతవరకు ఎదుర్కోవచ్చని ఆయన అన్నారు. సూక్ష్మ క్రిముల దారణకు కారణం కానీ క్యాన్సర్, బిపి, షుగర్, గుండె జబ్బులు, కీళ్ల నొప్పులు, వెన్నుపూస సంబంధిత వ్యాధులను యోగా ద్వారా తగ్గించుకోవచ్చని ఆయన తెలిపారు. జిమ్ ల కంటే యోగా వలన మనిషిలో జీవకల, ధైర్యం, మనసుకు ప్రశాంతత లభిస్తుందని ఆయన అన్నారు.పిల్లలు, పెద్దలు అందరూ యోగ పట్ల ఆకర్షితులను చేయుటకు మనం ఈ కార్యక్రమాన్ని బహిరంగంగా నిర్వహిం చుకుంటున్నామని ఆయన అన్నారు. రాబోవు రోజుల్లో ఈ కార్యక్రమాన్ని మరిన్ని చోట్ల నిర్వహించు కుంటున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని బహిరంగంగా నిర్వహించుకోవడంలో ప్రజల దృష్టిని యోగా వైపు మరల్చి వారి ఆరోగ్యాన్ని కాపాడే సదుద్దేశంతో నిర్వహిస్తున్నామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని ఎంతో ప్రత్యేక శ్రద్ధతో నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. భారతదేశాన్ని 2047 నాటికి వికసిత్ భారత్ గా తీర్చిదిద్దాలని భారత ప్రభుత్వం ఆశయం అని ఆయన తెలిపారు. దీనికి అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్రప్రదేశ్ గా చేయాలని ముఖ్యమంత్రి లక్ష్యం అని ఆయన తెలిపారు. స్వర్ణాంధ్ర తో పాటు యోగాంధ్ర ను అనుసంధానించి అభివృద్ధితో పాటు ఆరోగ్యపరంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశం అని ఆయన అన్నారు. రోజు యోగా చేసుకొనుటకు ఆసక్తి ఉన్న ఎడల కలెక్టర్ కార్యాలయము ఎదురుగల ఈటిసి హాలులో ప్రతిరోజు ఉదయం యోగా గురువు చేత శిక్షణకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. రోజు ఒక క్రమ పద్ధతిలో యోగా చేసుకోవడం వల్ల మంచి ఆరోగ్యాన్ని తద్వారా ఆయుష్ ను పెంచుకోవచ్చని ఆయన తెలిపారు. మే 31 తారీకును ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం గా నిర్వహించుకుంటున్నామని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ర్యాలీ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల వలన ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు వస్తాయన్నారు. ఆస్తమా, క్యాన్సర్ వంటి ప్రాణాంతకమైన వ్యాధులు వస్తాయని, అందుకు పొగాకు దూరంగా ఉండాలన్నారు. ఎవరైనా ధూమపానం సేవించినా, ఆ వాసనను పీల్చినా ప్రోగ తాగే వారి లెక్కలోకి వస్తారని ఆయన అన్నారు. పాన్,గుట్కా మొదలగు వాటిని సేవించిన కూడా క్యాన్సర్ కు గురవుతారని వారు అన్నారు. పొగాకు ఉత్పత్తులను వాడకుండా వాటికి దూరంగా ఉండాలని, ఈ విషయమై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ఈరోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు,ప్రజలతో జీవితాన్ని ఎంచుకో పొగాకును కాదు అనే అంశం పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ, పర్యాటక శాఖ అధికారి నాగిరెడ్డి, బాపట్ల రెవెన్యూ డివిల్ అధికారి పి గ్లోరియా, ఇతర అధికారులు, యోగా గురువులు , విద్యార్థిని విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ విద్యాభివృద్ధికి భారీ నిధులు..

# పర్చూరులో రూ.1.13 కోట్ల మంజూరు

◆ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కృషికి విద్యారంగానికి భారీ ప్రోత్సాహం ◆ హర్షం వ్యక్తం చేస్తున్న మేధావులు, విద్యావంతులు





**పర్చూరు, మే 31 (నవభూమి)** పర్చూరు నియోజకవర్గంలో గ్రామీణ విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసింది. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కోసం సర్వ శిక్ష అభియాన్ పథకం కింద మొత్తం రూ.1,13,85,000 నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ నిధుల విడుదలలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కృషి చేసినట్లు తెలియజేశారు.ఈ నిధులతో 16 ప్రధాన పనులు చేపట్టనున్నారు. ముఖ్యంగా పాఠశాలల భద్రత కోసం ప్రహరీ గోడల నిర్మాణానికి రూ.56.25 లక్షలు కేటాయించగా, వీటిలో పర్చూరు, దగ్గుబాడు, గర్నెపూడి, కొడవల వారి పాలెం, వీరన్నపాలెం వంటి గ్రామాల్లోని మండల పరిషత్ ప్రైమరీ పాఠశాలలకు రూ.9.37 లక్షలు చొప్పున నిధులు మంజూరయ్యాయి.అలాగే బాలురు మరియు బాలికల కోసం వేర్వేరు మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.26.60 లక్షలు కేటాయించగా, తీమిత పాడు, దగ్గుబాడు ఏబీనగర్, అడుసు మల్లి అంజయ్య, బోడవాడ తదితర పాఠశాలలు దీనితో లబ్ధి పొందనున్నాయి. ప్రతి పాఠశాలకు సగటున రూ.3.80 లక్షల మేరకు నిధులు మంజూరయ్యాయి.పాఠశాల భవనాల మరమ్మత్తుల కోసం రూ.18 లక్షలు విడుదలయ్యాయి. ఇందులో దగ్గుబాడు ఏబీనగర్, దగ్గుబాడు ఉర్దూ ప్రైమ్ హై స్కూల్, పర్చూరు ప్రైమరీ పాఠశాలకు తలా రూ.6 లక్షల మేరకు నిధులు అందాయి. అదనంగా మోటుపల్లి స్కూల్ బిల్డింగ్ నిర్మాణానికి ప్రత్యేకంగా రూ.13 లక్షలు కేటాయించారు.ఈ నిధుల విడుదల పట్ల స్థానిక మేధావులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ విద్యను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తీసుకున్న ఈ ముందడుగు అభినందనీయం అని పేర్కొన్నారు. విద్యా రంగ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ అభివృద్ధి చర్యలతో గ్రామీణ ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలు మెరుగవుతాయని, పాఠశాలలు మరింత ఆకర్షణీయంగా మారి విద్యార్థుల హాజరు పెరిగే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.



## కల నెరవేర్చిన అభివృద్ధి నేత .. ఏలూరి సాంబశివరావుకు ప్రజల పాలాభిషేకం





**పర్చూరు, మే 31 (నవభూమి)** పర్చూరు నియోజకవర్గంలో అభివృద్ధి రూపుదిద్దుకుంటోంది. దశాబ్దాల కలను నెరవేర్చిన శ్రేయోభిలాషిగా, అభివృద్ధి ప్రదాతగా పేరొందిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు పెద్దగంజాం, చిన్నగంజాం ప్రాంత ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్టీఆర్ వారధి నుండి కొత్తగొల్లపాలెం వరకు రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం మంజూరు చేసిన రూ.3.15 కోట్లు ప్రజల్లో ఆనందాన్ని కలిగించాయి.ఈ మేరకు ఎమ్మెల్యే ఏలూరికి ఘన స్వాగతం పలికిన ప్రజలు, ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి తమ అభిమానాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్థానికులు తరలివచ్చారు. ఎన్టీఆర్ వారధిపై నిర్వహించిన బైక్ ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు కార్యనిర్వాహక కార్యదర్శి ఆసోది సుబ్బారెడ్డి మాట్లాడుతూ, "అనేక సంవత్సరాలుగా రహదారి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వాటిని గమనించి స్పందించిన ఏలూరి గారు చంద్రబాబు గారిని ఒప్పించి నిధులు మంజూరు చేయించారు. ఇది నిజమైన ప్రజాసేవకు నిదర్శనం," అని అన్నారు.ఈ సందర్భంగా పలువురు తెలుగుదేశం నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సీనియర్ నాయకులు ఆసోది బ్రహ్మారెడ్డి, ఉపాధ్యక్షుడు కోకి ఉదయ భాస్కర్ రెడ్డి, సర్పంచ్ నక్కల కృష్ణ, బీసీ సెల్ నాయకులు వాటుపల్లి ఏడుకొండలు, ఎంపీటీసీలు మున్నం నాగాంజ, రాంబాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ప్రజల సమస్యలు గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే ఏలూరి ఎప్పుడూ చెబుతూ ఉంటారు. ఇప్పుడు ఆ మాటలన్నీ క్షేత్రస్థాయిలో కార్యరూపం దాల్చాయి. ప్రజల మన్ననలు అందుకుంటూ, అభివృద్ధి పథంలో నియోజకవర్గాన్ని నడిపిస్తున్న ఎమ్మెల్యే ఏలూరికి ప్రజలందరి తరఫున అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

## వల్లూరు ఆధ్వర్యంలో జమ్ము మానేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

### అంగరంగ వైభవంగా వెంకయ్య స్వామి పల్లకి సేవ





**అనంతసాగరం-నవభూమి :** మండల కేంద్రమైన అనంతసాగరంలోని జమ్మమాను కుంట వద్ద వెలిసి ఉన్న వెంకయ్య స్వామి గుడివద్ద ఉన్న జమ్ము మానేశ్వర ఆలయంలో వల్లూరు రామిరెడ్డి, ప్రభావతమ్మ ఆధ్వర్యంలో వారి కుమారులు వల్లూరు వెంకటరమణారెడ్డి, సుబ్బారెడ్డి దంపతులు అంగరంగా వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్రాభిషేకం, అభిషేకం, పాలాభిషేకం చేశారు. జమ్ము మానేశ్వరునికి,భవానీ మాతకు ప్రత్యేకంగా వస్త్రాలను సమర్పించారు. అనంతరం వెంకయ్య స్వామి ఆలయంలో వెంకయ్య స్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు, పల్లకి సేవ, భజన కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం సుమారు250 మంది భక్తులకు పైగా అన్నదాన కార్యక్రమం భారీగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యాక్టివిటీ కార్యదర్శి బట్రెడ్డి జనార్దన్ రెడ్డి, సద్ద రవీంద్రారెడ్డి,తెలుగుదేశం నాయకులు తిరుపతి నాయుడు, కేత శ్రీనివాసులు రెడ్డి, మెట్టుకూరు సుబ్బారెడ్డి, మెట్టుకూరు జనార్దన్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు వల్లూరు రాజేష్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేత రవీంద్రారెడ్డి, బట్రెడ్డి నాగేంద్ర రెడ్డి, గ్రామస్తులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పని ఒత్తిడికి సమస్యలకు ఆత్మహత్య పరిష్కారం కాదు



**దెందులూరు మే 31 నవభూమి :**ఏలూరు శాంతినగర్ -2 సచివాలయ కళ్యాణి మృతికి సంతాపం తెలియజేస్తున్న ఏలూరు అర్బన్ ఆరోగ్య కార్యకర్తలు మరియు సచివాలయ సిబ్బంది ఈ సందర్భంగా యూనియన్ నాయకుడు గోవింద రావు మాట్లాడుతూ పని ఒత్తిడి ఉన్నప్పటికీ ఎవరూ ఆత్మహత్య చేసుకోవద్దని ఫ్రెండ్స్ తో బాధ చెప్పుకునే ఓదార్పు పొందాలని ఇలా చేయడం వల్ల కుటుంబం అస్తవ్యస్తమవుతుందని కాబట్టి ప్రతి ఒక్కరూ ధైర్యంగా ఉండాలని ఆత్మహత్యలకు పాల్పడ వద్దని కోరారు కొవ్వొత్తులతో మున్సిపల్ కార్పొరేషన్ వద్ద ప్రగాఢ స సంతాపం తెలియజేశారు కళ్యాణి కుటుంబానికి ఆర్థికంగా చేయూతనివ్వాలని తనకు రావాల్సిన ఆర్థిక బెనిఫిట్ సకాలంలో మంజూరు చేయాలని అధికారులు కోరారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు శ్రీ లక్ష్మి,, నాగమణి, వెంకటలక్ష్మి,శ్యామల, సునీత, శశారత్నం, అర్బన్ సిబ్బంది అందరు పాల్గొన్నారు.



# ట్రంకురోడ్డుకు నూతన శోభ



**ఒంగోలు-నవభూమి :** సుదీర్ఘ కాలంగా ముందడుగు పడని ట్రంక్‌రోడ్డు విస్తరణ మరోసారి తెరపైకి వచ్చింది. ట్రాఫిక్ సమస్య నివారణ, నగర అభివృద్ధి దృష్ట్యా ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ఆదేశాలతో కార్పొరేషన్ అధికారులు చర్యలు చేపట్టారు. ఇప్పటికే నగరంలోని పలు ముఖ్యమైన రహదారుల విస్తరణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. త్వరలోనే కొత్తపట్నం బస్టాండ్ సెంటర్ నుంచి మస్తాన్ దర్గా వరకు ఉన్న రోడ్డును 80 అడుగులకు విస్తరణ చేయనున్నారు. అందుకోసం సోమవారం ఆ రోడ్డు మార్గంలో టౌన్ ప్లానింగ్ అధికారులు మార్కింగ్ చేయనున్నారు. అలాగే మిరియాలపాలెం నుంచి మస్తాన్ దర్గా వరకు ట్రంక్‌రోడ్డును విస్తరణ చేసే దిశగా చర్యలు వేగవంతం చేశారు. ఈ మేరకు శుక్రవారం టౌన్ ప్లానింగ్ అధికారులు, రోడ్డు విస్తరణ కోసం మార్కింగ్ చేశారు. దీంతో త్వరలోనే ట్రంక్‌రోడ్డు నూతన శోభను సంతరించుకోనుంది. అనేకసార్లు ప్రతిపాదన.. అంతలోనే వాయిదానగర హోదాకు అనుగుణంగా రహదారుల విస్తరణ ఉండాలన్న దిశగా మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా చర్యలు చేపట్టారు. అయితే 2006లో యక్కల తులసీరావు మునిసిపల్ చైర్మన్‌గా ఉన్న సమయంలో ఒకసారి ట్రంక్‌రోడ్డు విస్తరణ చేయాలని అప్పటి పాలకవర్గం ప్రతిపాదించింది. పలు రాజకీయాల కారణాలు, వ్యాపారుల నుంచి వచ్చిన ఒత్తిళ్లతో ముందడుగు పడలేదు. 2012లో అప్పటి పురపాలక శాఖ మంత్రి మానుగుంట మహీధర్‌రెడ్డి హయాంలోనూ ట్రంక్‌రోడ్, కర్నూలు రోడ్ విస్తరణ చేయాలని భావించారు. అయితే అప్పట్లో కర్నూలు రోడ్డు విస్తరణ మాత్రమే జరిగింది.

## ఎమ్మెల్యేను సన్మానించిన రేషన్ డీలర్లు



**పెద్దపంజాణి నవభూమి న్యూస్ :** నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన రేషన్ డీలర్లు పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డిని శనివారం ఘనంగా సన్మానించారు. రేపటి నుంచి రేషన్ దుకాణాలలో డీలర్ల ద్వారానే నిత్యావసర సరుకుల పంపిణికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడాన్ని హర్షిస్తూ పలమనేరు రూరల్, గంగవరం, పెద్దపంజాణి మండలంలోని డీలర్లు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ ను కట్ చేసి సంభరాలు చేసుకున్నారు. ఎండియు, (మొబైల్ డిస్పెన్సరి యూనిట్) వాహనాలను తొలగించి రేషన్ సరుకుల పంపిణిని డీలర్లు చేపట్టే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం శుభ పరిణామమని కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నినాదాలు చేసారు. ప్రజలకు ఏమాత్రం ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా నిత్యావసరాల పంపిణి చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల డీలర్ల సంఘం అధ్యక్షులు ఉపాధ్యక్షులు రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిద్ధి వినాయక ఆలయ వార్షికోత్సవ వేడుకలు



**మాడుగుల-నవభూమి :**మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో స్థానిక హై స్కూల్ కాలనీలో వేంచేసియున్న శ్రీ సిద్ధి వినాయక ఆలయ 12 వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సుబ్బారావు స్వామివారికి పంచామృత అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పది రకాల పదార్థాలు నైవేద్యంగా సమర్పించారు. ఈ కార్యక్రమం లో భక్తులు అధికంగా పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.


## విపత్తు నిర్వహణపై అధికారులు ప్రణాళికలు రూపొందించాలి

**జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి**



**బాపట్ల-నవభూమి :**విపత్తు నిర్వహణపై అధికారులు ప్రణాళికలు రూపొందించాలి, ఆ దిశగా పని చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. తుపాను హెచ్చరికల నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్య కార్యదర్శి విజయానంద్ శనివారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ ఏడాది వర్షాలు అధికంగా పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ నుంచి సమాచారం అందిందన్నారు. పంట కాల్వలు, చప్టాలు, చెక్ డ్యాములు ఎలా ఉన్నాయో పరిశీలించాలన్నారు. కాల్వలు, చెరువు కట్టలు బలహీనంగా ఉన్న వాటిని గుర్తించి బలోపేతానికి చర్యలు తీసుకోవాలన్నారు. అధికంగా వర్షాలు కురిస్తే పట్టణ ప్రాంతాలలోని మురికి కాల్వలోని మురుగు రహదారులపై పొర్లిపారే అవకాశం ఉన్నందున ముందస్తుగా పూడికతీత పనులు చేపట్టాలన్నారు. మలేరియా, డయేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు సోకకుండా ముందుగానే నివారణకు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. తదుపరి ఆర్డీవోలు, సంబంధిత అధికారులతో కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. తుపాను హెచ్చరిక నేపథ్యంలో గ్రామ స్థాయిలో విపత్తు నిర్వహణ కమిటీలను అధికారులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ వెంకట మురళి ఆదేశించారు. బాపట్ల జిల్లాలో ఆరు మండలాలలో 31 గ్రామాలు తీర ప్రాంతంలో ఉన్నాయన్నారు. 83 ఆవాస ప్రాంతాలలో ప్రజలు నివాసం ఉంటున్నారని చెప్పారు. ఆకస్మికంగా 20 ఎంఎం వర్షం కురిస్తే దిగువ ప్రాంతాలలో తీసుకోవాల్సిన సహాయక చర్యలపై ఆయన పలు సూచనలు చేశారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్న వారిని గుర్తించాలన్నారు. మూడు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను ముందస్తుగానే నిల్వ చేసుకోవాలని ఆదేశించారు. విపత్తు నిర్వహణపై అధికారుల ప్రణాళికలు, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలపై ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో బాపట్ల, చీరాల ఆర్డీవోలు పి గ్లోరియా, చంద్రశేఖర్, ఉప కలెక్టర్ లవన్న, పర్యవేక్షకులు షేక్ షఫీ, తదితరులు పాల్గొన్నారు.

## కేజే పురం అక్రమణలపై సహ చట్టంలో దరఖాస్తు



**మాడుగుల జూన్ 1 నవభూమి** :మాడుగుల : మండలం లోని కేజే పురం గ్రామంలోన ఆర్ అండ్ బి రోడ్డు ఆక్రమించి ఆక్రమణ నిర్మాణాలు జరిపిన దానిపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్న పట్టించుకోవడం లేదంటూ భానోదయ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ , వేంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఆర్.రామకొండలరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకుండా ఫైల్ ఎందుకు క్లోజ్ చేశారని శుక్రవారం తహసీల్దార్ రమాదేవిని కోరారు.

# జూన్ 2న గుత్తిలో పరిష్కార వేదిక

◆ **గుత్తి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి:జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**



**అనంతపురం, మే 31 : నవభూమి :**జూన్ 2వ తేదీన సోమవారం గుత్తిలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని గుత్తి పట్టణంలోని పత్తికొండ రోడ్డులో ఉన్న వసుధ ఫంక్షన్ హాల్ లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బైరిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్‌కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. గుత్తి మండల ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతపురం కలెక్టరేట్ లో గ్రీవెన్స్ స్వీకరణ ఉండదు, ప్రజలు గమనించగలరు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. అలాగే అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని సూచించారు.

## నిబద్ధతతో విధులు నిర్వహించినప్పుడే

# అందరి మనస్సులో చెరగని ముద్ర వేసుకుంటారు

◆ **సమాచార పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకులు టి మోహన్ రాజు**







**బాపట్ల -నవభూమి :** నిబద్ధతతో విధులు నిర్వహించినప్పుడే అందరి మనస్సులో చెరగని ముద్ర వేసుకుంటారని సమాచార పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకులు టి మోహన్ రాజు చెప్పారు. సమాచార శాఖలో 30 సంవత్సరాలు విశిష్ట సేవలందించిన ఏ.వి.సూపర్ వైజర్ గడ్డం కృష్ణారావు ఉద్యోగ విరమణ సందర్భంగా ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం శనివారం స్థానిక జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో జరిగింది. ఉద్యోగ విరమణ పొందిన కృష్ణారావుతో పాటు ఆయన సతీమణిని అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు శాలువలు కప్పి పుష్ప మాలలతో ఘనంగా సన్మానించారు. కృష్ణారావును పుష్ప మాలలతో సత్కరించగా, పలువురు నూతన వస్త్రాలు, జ్ఞాపికలను బహుకరించారు. అంకితభావంతో పనిచేసిన కృష్ణారావు అందరిలో మంచి పేరు సంపాదించుకున్నారని సహాయ సంచాలకులు అన్నారు. చిత్తశుద్ధితో పనిచేసిన వారిని తోటి ఉద్యోగులు ఎల్లప్పుడు గుర్తుంచుకుంటారన్నారు. ప్రతి ఉద్యోగి అలాంటి గుర్తింపును తెచ్చుకున్నప్పుడే జీవితానికి సార్థకత ఉంటుందన్నారు. ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమేనని, కృష్ణారావు తన విధుల పట్ల బాధ్యతతో వ్యవహరించే వారన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలను విస్తృతంగా ప్రజలలోకి తీసుకువెళ్లడంలో ప్రధాన భూమిక పోషించే ఈ శాఖలో 30 సంవత్సరాలు విశేష సేవలందించి ఉద్యోగ విరమణ చేస్తున్న కృష్ణారావుకు సహాయ సంచాలకులు శుభాకాంక్షలు తెలిపారు. విశ్రాంత ఉద్యోగిగా ఆయన భావి జీవితం ఆయురారోగ్యంతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాలశాఖ సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్ ఎస్ కృష్ణమోహన్, ఏపీఆర్ఓ ఐ.సురేష్, పి ఆర్ ఓ కె.కిరణ్ కుమార్, సీనియర్ సహాయకులు పద్మావతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు జిల్లాల నుంచి సమాచార శాఖ అధికారులు సిబ్బంది, కార్యాలయ సిబ్బంది, పాత్రికేయులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## జూన్ 4న వెన్నుపోటు దినోత్సవంను

# జయప్రదం చేయండి

◆ **కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేవు** ◆ **వైఎస్ఆర్సీపీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మేరుగ నాగార్జున**



**బాపట్ల -నవభూమి :** జూన్ 4వ తేదీన జరిగే వెన్నుపోటు దినోత్సవ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ ఇంచార్జి కోనా రఘుపతి ఆధ్వర్యంలో నిర్వహించు కార్యక్రమానికి పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు మేరుగ నాగార్జున పిలుపునిచ్చారు. బాపట్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి జిల్లా అధ్యక్షులు మేరుగ నాగార్జున విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు రాష్ట్రంలోని యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనకు హామీ ఇచ్చి యువతను మోసం చేశారన్నారు. సూపర్ సిక్స్ పథకాలు పేరుతొ ప్రజలను మోసం చేశారని ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుండా ప్రజలను మోసం చేస్తూనే ఉన్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన వరి, పొగాకు, మిర్చి పంటకు గిట్టుబాటు ధర కల్పించకుండా కూటమి ప్రభుత్వం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక విధానాల వలన రైతులు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధరలు కల్పించకుండా రాష్ట్రంలో రైతులందరూ రోడ్డున పడాల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వం హయాంలో రైతులు కి మేలు జరిగిందన్నారు. రైతులకి రైతు భరోసా కేంద్రాల ద్వారా పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకున్న ప్రభుత్వం వైసీపీ అని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి రైతులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ప్రభుత్వ పనితీరు ఉందని తెలిపారు. రైతులు పండించిన పంటను కొనే నాథుడు లేక అల్లాడుతున్నారని వాపోయారు. గత ప్రభుత్వ హయాంలో మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేసి రైతులను ఆదుకుందని గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో రూ.3000 కోట్ల రూపాయలతో ధరలు స్థిరీకరణకు కేటాయించి రైతులకు మద్దతు ధర కల్పించమన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతులకు పక్షపాతిగా ఉంటూ వారికి అండగా పోరాడుతామని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో రైతులకు గిట్టుబాటు ధర మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో కల్పించి ప్రజలకు విక్రయించామన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి పట్టణ పార్టీ అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గవిని కృష్ణమూర్తి, జోగి రాజా, కోక్కిలిగడ్డ చెంచయ్య కటికల యెహోషువ, ఏడుకొండలు, అంకమ్మరావు, పిన్ని బోయిన ప్రసాద్, ఒడ్డిముక్కల దేవిడ్, నక్క వీరారెడ్డి, సముద్రాలు గౌడ్, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**బాపట్ల - నవభూమి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం శనివారం బాపట్ల పురపాలక సంఘంలోని 9వవార్డు చిల్లర గొల్లపాలెంలో జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి స్వయంగా పాల్గొని లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారిణి పి.గ్లోరియా, డి.అర్.డి.ఏ.ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాసరావు,మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి,తహసిల్దారు షేక్. సలీమా,ఇతర ఉన్నతాధికారు పాల్గొన్నారు.



## ఘనంగా సూపర్ స్టార్ కృష్ణ 82వ జయంతి వేడుకలు



**అనంతపురం మే 31 నవభూమి** :సూపర్ స్టార్ కృష్ణా 82వ జయంతి వేడుకలను శుక్రవారం నగరంలో ఘనంగా నిర్వహించారు. సూపర్ స్టార్ కృష్ణా 82వ జయంతి వేడుకలను పురస్కరించుకుని కృష్ణసేనా నాయకులు నూర్ మహ్మద్ ఆధ్వర్యంలో కమలనగర్ లోని మహిళా హృద్యాశ్రమం నందు వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యతిథులుగా కృష్ణసేన నాయకులు ఆలమూరు శ్రీనివాసరెడ్డి. రవిరాజ్.సికిందర్ లు హాజరై వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా సినీ నటుడుగా,రాజకీయ నాయకులుగా సూపర్ స్టార్ కృష్ణా చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అభిమానులు శీనా.నాగరాజు.రాజు. అరవింద రెడ్డి.రాము. తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

**పదవీ విరమణ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**



**అనంతపురం మే 31 నవభూమి :**ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. కొత్తచెరువు మండల కేంద్రంలోని ఓ ప్రవేట్ కళ్యాణ మండపంలో శనివారం కొత్తచెరువు మండల తహసీల్దార్ నీలకం రెడ్డి కి ఏర్పాటుచేసిన పదవీ విరమణ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 1987లో ఉద్యోగ ప్రస్తావాన్ని కొనసాగించిన నీలకంఠ రెడ్డి తమ ఉద్యోగ బాధ్యతలను ఎంతో సమర్థవంతమైన అధికారిగా గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. ప్రతి ఉద్యోగి ఆయా ఉద్యోగ రంగంలో కష్టపడి పనిచేసి ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు అలాంటి వారిలో నీలకంఠ రెడ్డి మంచి పేరు సంపాదించుకున్నారని కొనియాడారు. ఆయన 30 ఏళ్ల ఉద్యోగ జీవితంలో మచ్చలేని వ్యక్తిగా తమ విధులను నిర్వర్తించారని పేర్కొన్నారు. పేదలకు సేవ చేయాలనే ఆలోచన తపన ప్రతి ఉద్యోగికి ఉండాలని సూచించారు. ప్రజలకు సేవ చేసే భాగ్యం ఉద్యోగికి మాత్రమే దక్కుతుందని ఇది దేవుడిచ్చిన ఒక వరం అన్నారు. ఆయన తన ఉద్యోగ ప్రస్థానాన్ని అత్యంత విజయవంతంగా కొనసాగించడం వెనుక అయన సతీమణి సరస్వతి ,వారి కుటుంబ సభ్యుల సహకారం మరువలేనిదని అన్నారు. నీలకంఠరెడ్డికి, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మంచి అయూరు ఆరోగ్యాలతో ఉండేలా ఆశీస్సులు ఇవ్వాలని కోరారు .ఈ కార్యక్రమంలో కొత్త చెరువు,బుక్క పట్నం, పుట్టపర్తి మండలాల తహసీల్దార్లు ,రెవిన్యూ అధికారులు ,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు,తహశీల్దార్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే వేగేశన







**బాపట్ల-నవభూమి :** పట్టణంలోని 24వ వార్డు ఇమ్మడిశెట్టివారిపాలెంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని పెన్షన్ దారులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ 1వ తేదీన ఆదివారం సెలవు కావడం వలన ఒక రోజు ముందుగా 31 వ తారీకునే పెన్షన్ ఇచ్చే ఆలోచన ఎంతో గర్వంగా చెప్పుకునే విషయమని నరేంద్ర వర్మ అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందించడం సంతోషదాయకమని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ అన్నారు. ఒకరోజు ముందుగానే పెన్షన్ అందిస్తున్న ఈ ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని పెన్షన్దారులు తెలియజేస్తున్నారన్నారు. 31వ తేదీనే పెన్షన్ తీసుకుంటున్న అర్హులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి, బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కుట్టుబోయిన రమేష్ , అదికారులు,తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ చేతుల మీదుగా

**సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ**

**కాశినాయన మే 31 ( నవ భూమి ):**బద్వేల్ నియోజకవర్గ టీడీపీ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ చేతుల మీదుగా కాశినాయన మండలం బాలయపల్లె గ్రామానికి చెందిన కల్లూరి నరసింహారెడ్డి కి శనివారం 36 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విజయమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నియోజకవర్గంలోని ఎంతోమందికి వైద్య సహాయం కోసం ఈ ఫండ్ సద్వినియోగ పడిందని అర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాశినాయన మండలం తెలుగుదేశం నాయకులు బసిరెడ్డి రవీంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, జయరామిరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

